# అవతారిక !

"పాటలు పద్యములు లేకున్న నాటకము రక్తికట్టదు" అని నేటి కాలమున కేవల గద్యనాటకము ప్రకటించుట సాహసకృత్యము. ఐన నాయభిప్రాయ మొకేభంగియని నమ్మి ఈ నాటకమును [illegible] [illegible] ప్రదర్శించి, మొట్ట [illegible] నా [illegible] సహాయముగా [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] మాలు [illegible] [illegible] నాటకములు రచించి [illegible] [illegible] [illegible] యశము [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రకటించితిమి.

[illegible] [illegible] [illegible] ముందు [illegible] [illegible] [illegible] మాయుద్యమమునకు [illegible] [illegible] మొసంగుదురుగాక !

[illegible] [illegible] [illegible] జేయు [illegible] [illegible] [illegible] శ్రీయుత [illegible] రాయలుగారికిని [illegible] జయప్రదముగా ప్రదర్శించిన మామిత్రులకును ననేక [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] వేంకట [illegible]
ప్రకాశకుడు.

రాజమహేంద్రి

# చంద్రగుప్త

## మొదటి అంకము.

---

### మొదటి రంగము.

(సింధునదీతటము—సికందరు, సెల్యూకసు, హెలెను.)

సికం — సెల్యూకస్! సత్యమే. ఈ దేశము మహావిచిత్రమైనది. పగటివేళ ప్రచండ భాస్కరుడు నిజకరణమ్యూఖములచే గాఢనీలాకాశమును ప్రకాశమానము జేయ రాత్రులయందు స్వచ్ఛచంద్రుడు నిస్సాంద్రకాంతిప్రవాహమున దానిని వెల్ల జేయును. చీకటిరాత్రులయందగణిత తారాగణము కనులు మినుమిట్లుగొనునట్లు చేయుటజూడ మనమున విస్మయానంద పారవశ్యము లుత్పన్నములగును. వర్షర్తువున నీలమేఘములు గుమిగూడి ఘోరగర్జనముల నొనర్చుచు దిక్కుల నల్లజేయును, ప్రచండ శత్రుసైన్యములభాతి గగనమును ఆక్రమించి స్తంభీభూతమువలె నావరించియుండును. ఈ దేశమునకు శిరోభూషణమగు గగనచుంబి హిమాలయము నవలోకింపుము. ప్రకాశమాన క్షమయమగు మంచు ముకుటమును దాల్చియున్న శ్వేతాంబరధా

చం॥ గు॥—ఇదియా నాయపరాధము! సికందరు చక్రవర్తి మహావీరుడని వింటిని, కాని గృహహీనుడు నసహాయుడు నగు నొకహిందూ రాజపుత్త్రుడు తనయొద్ద యుద్ధమర్మముల నేర్చుకొనవచ్చిన, వాని జూచి భయపడునంత పిరికివాడని నేను ప్రత్యక్షముగా గన్గొంటిని. ఓహో! యవనసార్వభౌము డిట్టి కాపురుషుడని నే దలపనైతి!

సికం—సెల్యూకస్! వీని జెఅలో ద్రోయుము.

సెల్యూ—ఎవడురా అక్కడ? (భటులు వత్తురు)

చం॥ గు॥—సార్వభౌమా! నాబొందిలో బ్రాణముండు నంతవరకు నన్ను జెరలో ద్రోయజాలవు. (కత్తిదూయును)

సికం—మేలు! శూరాగ్రేసరా! మేలు! నీయిచ్చవచ్చినట్లుండుము. నిన్ను జెఅబెట్టను, ఊరక బరీక్ష జేసితిని. నిర్భయుడవై నీరాజ్యమునకు బొమ్ము. నీకొక పరమరహస్యము చెప్పెదను. దానిజ్ఞప్తియం దుంచుము. అపహృతరాజ్యము నార్జించి దుర్జయుడవై దిగ్విజయము సేయుదువు. నీవు ముక్తుడవు. పొమ్ము.

చం|గు|—క్షీణభాగమున రక్తముప్రవహించుచున్నది.

చాణ—సప్రవాహము?

చం|గు|రక్తప్రవాహము.

చాణ—మూర్ఖుడా? అదిరక్తమా? కాదు కాదు మ దేహమున రక్తమెక్కడిది? అది హిమానీప్రవాహము. నీ రక్తమంతయు గడ్డకట్టినది.

చం|గు|—గురుదేవా! నేనంతయు వింటిని. నాకు మీరాజ్ఞ నొసంగినజాలు: నన్నాక్రమించి పలుకుచు. "చంద్రగుప్తా! నీవుముందు నిలువు"మన్నజాలును, నూతనోత్సాహము నెక్కబెట్టెను.

చాణ—చేయగలవా?

చం|గు|—నిశ్చయముగా! మహాత్ముండగు సికందరు నాబాల్యమునందు మున్నొక్కనాడు "నీవు సద్విజయుడవు కాగలవ"ని పలికెను. ఆపలుకు సర్వకాలసర్వావస్థలయందును నా చెవిలో ఘంటవలె మ్రోగుచున్నది. ఆమహాత్ముని భవిష్యద్వాణికి దోడు మీయాశీర్వచన బలముండిన ఎట్టి దుర్ఘటమైన పనినైన నిర్వహింపగలను. నే నుపక్రమింపబోవు మహాయజ్ఞమునకు మీరుపద్రష్టపదమును స్వీకరించి నాహస్తమున కంకణసూత్రము గట్టుడు.

చాణ—ప్రాణేశ్వరీ! నీయాజ్ఞయేమి? నీకు సమ్మతమేనా?—ఇంక కొదవయేమి? చంద్రగుప్తా! నాయాజ్ఞనుల్లంఘింపనని నాపదములంటి ప్రమాణము సేయుము.

హెలె—మన రాజ్యమునుండి పారదోలుము, ఉరి తీయవలదు.

సెల్యూ—అమ్మా! వీని నీవెరుగవు, వీని జంపక మానను.

హెలె—ఇతడు వీరుడు, తప్పు చేసినని యొప్పుకొనుచున్నాడు, ఇది కడసారిగా భావించి క్షమించి నిర్వాసితుని జేయుము.

ఏంటి—క్షమింపుమని నేను వేడికొనను. అమ్మా, నే నపరాధ మొనర్చితిని. నీయిచ్చవచ్చిన ట్లొనరింపుము.

హెలె—తండ్రీ, వీని జంపవలదని నేను ప్రార్థించుచుంటిని, నాకొఱకు క్షమింపుము.

సెల్యూ—సరే. ఈయపరాధమును మన్నించితిని, నా రాజ్యము నుండి పొమ్ము. తిరుగ నెన్నడేని నా రాష్ట్రమున గాలుపెట్టితివా నీకు మరణము తప్పదు (అతడు పోవును.)

హెలె—తండ్రీ! నీవు వీని విడుతువని యెరుగుదు.

సెల్యూ—అమ్మా! నీవు చేతులు జోడించితివా నా యుక్తులన్నియు పరాజితములగును. లేక లేక కలిగిన మదేక పుత్రికవు. కావున నీకు నాపై సర్వాధికారము గలదు.

హెలె—ఈవిషయమును తెమిస్టాక్లీ సేమన్నాడు?

సెల్యూ—ఏమియు అనలేదు. నీ వసాధ్యురాల వగుచున్నావు. (పోవును)

హెలె—తండ్రీ నీ కేది యిష్టమో అదియే నాకిష్టము.

చాణ—బేలా! సమరసమ్ముఖమున నుపసంహార మూర్తియా? ఆకాశమెంత నిశ్శబ్దముగా నున్నదో గనుచుంటివిలేదా? ఇయ్యెడ తుపాను రాగలదనియెంచి యందరూ ఊపిరిబిగబట్టి దానిఝంకారము విన వేచియున్నారు. అంతయూ సిద్ధమైనది. స్త్రీలప్రార్థనములు వినటకును బుడిబుడి దుఃఖములు గనుటకును ఇది యవసరముకాదు. నీవు శిబిరమునకు బొమ్ము.

ముర—స్త్రీలప్రార్థనములు, నారీదుఃఖములు నరణ్యరోదనమా? స్త్రీల నింత యవజ్ఞ సేయ జనునా? నాహృదయము నెట్టియూహ వేధించుచున్నదో మీరేమెరుంగుదురు? దాని నేనెట్లు సహించియుంటినో మీరు భావింపగలరా?

చాణ—అజ్ఞురాలవు. నీకేమి తెలియును? కాంతాగారలోహద్వారములపై తనునెత్తురును గార్చుకొని విమ్మిన రక్తముచే నేలను సిక్తముగజేయు యుద్ధవేదనలను పురుషులుప్తగౌరవ దీనతామాహాత్మ్యము నీవెట్లెరుగ గలవు? నారీ! ప్రతిహింసారాజ్యాలను నీవెట్లు చూడగలవు? అది మొదలింతయు భగ్గుభగ్గుమని మండుచున్నదే!...విరక్తురాలవు గాకుము, పొమ్ము నీశిబిరమునకు-యుద్ధ మనివార్యము.

ముర—కాని, ముహూర్తమా!

చాణ—వెళ్ళవేమి? (ఆమెపోవును) పందిముఖము, సాలీడుచర్మము, శవమునదహించినకంపు, ఆముకమురుచి, గాడిదె స్వనము—వీటినన్నిటినొక గూనలో బోసిపొయ్యిపై బెట్టితిని.

చాణ—పొమ్ము (ఆతడు పోవ) ఉదారయువకుడు! సుందరియా మేమి ?—ప్రేయసీ ! కాదు కాదు. ప్రమాదమున సరిహద్దుదాటినది...బుద్ధిహీనుడు ! ఇంకొకనికై తనసర్వస్వము నగ్నికి నాహుతింబలె సమర్పించుచున్నాడు. చంద్రగుప్తుడు నీకేమికావలయు ? మూర్ఖుడా !

---

మూఁడవ దృశ్యము

—:♦:—

గాంధార రాజసభ—ఆంటిగోనసు సెల్యూకసులు సభాసదులు.

ఆంటి— సెల్యూకసు సార్వభౌమా ! నీవు నా ఖైదివి.

సెల్యూ—నే నెఱుఁగుదును.

ఆంటి—నాటిదంభ మెక్కడకు బోయెను ?

సెల్యూ—నా కెప్పుడును నాదంభము లేదు. యుద్ధమున జయము రాదా, పరాజయము రాదా ? అనేక యుద్ధములందు నేను జయించితిని, నేఁడు నీకోడితి; తిరుగ యుద్ధమున-

ఆంటి—ఇక నీవు యుద్ధము సేయఁబోవు, ఇదియే నీచరమ యుద్ధము.

సెల్యూ—ఇదియే నడసాగినా ? నన్ను చంపఁదలచితివా ?

ఆంటి—చంపను...చంపను.

సెల్యూ—ఇంక నేమి సేయఁదలచితివి? ఆంటిగోనస్,

సెల్యూ—ఆ, ఆ, వలదు; వలదు; అట్లెన్నటికి జరుగ వలదు. అంతకన్న నరకమున ద్రోసినను సంసిద్ధుడను. నన్ను నమ్ము కార్యముసాధించువాడ గాను, నా కట్టి స్వేచ్ఛ వలదు. నేను యవనుడ. ఇది క్షణిక దౌర్బల్యము. భటులారా! నను పుడు, కారాగృహమునకు బోవుదను. ప్రభునిష్టమెట్లో అట్లే జరుగనిండు. అమ్మా! నాకు సెలవిమ్ము (ముద్దుపెట్టుకొనును)

(వారందరు. పోవుచుండ చంద్ర మోకను వారినాపి)

చంద్ర—సెల్యూకస్! నీవు ముక్తుడవు- జారజుడనని నాకెంత యపకీర్తి వచ్చినను నేను యవనుడ, మహాత్వమున నెరుగుదు. ఈరాగము కేవలము హ్యాస్యమే యనజెల్లదు, స్వర్గీయ మనవలయు - ఇంతకన్న సుందరతరదృశ్యకల్పన మానవులయందు గానము. నిన్నుజూడ కఠినహృదయుడనగు నాకన్నులే బాష్పపూరితములయ్యె-భగవన్మహిమ! హెలెన్, నిన్ను బొందగు యోగ్యత నాకులేదు, నా పేరాసను మన్నింపుము. సెల్యూకస్, సింహాసనము నీవు కైకొమ్ము. మీకు శుభములు చేకూరుగాక! నా బాహుబలమున నెన్నడో యెక్కడనో రాజ్యము నార్జించుకొనెద - కాలమున కవధి లేదు, పృథ్వీకంతము లేదు.

---

ఈనిబిడారణ్యమున, పులులు, రేచులు, ఎలుగులూ మొదలగు ఘాతుకమృగంబులు లేనిలోటు మనుష్యులు తొలగించిరి. భేదమేమన-ఘాతుకమృగములు కడుపునింపుకొనుటకు నన్యోపాయము లేనితరి మానవుల జంపి తద్రక్తపానము జేయును. మనుష్యులన్ననో, లోభాంధకారవశత హింసాప్రవర్తులై యొండొరుల కంఠములను నరకుకొందురు. ఈసృష్టియాతయు ననాయకోట్లు. మార్తాండుడ స్తమింపనున్నాడు, పగటిచితాగ్ని నలుదెసల ముసరుచు మాడుచు ప్రసరించుచున్నది. రేపు సూర్యుడు ముదయించును. ఒకానొకదినమున సూర్యుడే యుండడు. అట్టిదినమింకను రానున్నది. ఈసూర్యుని క్రమముగా క్షీణించి మసీసమై ధూసరితమగును. అందలి పాండుర స్వర్ణధూమము పాంసురంబగు పృథ్విపై బడగలదు. కొంతకాలమునకు కాంతియు నుండక కృష్ణసూర్యుడు శూన్యాకాశమున నదృశ్యుడగును. ఆహా! అప్పటిదృశ్య మెంత గరిమామయముగ నుండునోకదా !

(కాత్యాయనుడు వచ్చును)

కాత్యా—ఆర్యా ! యుద్ధమున మనకు పరాజయము.

చాణ—పరాజయమా ! ఏల ?

కాత్యా—చంద్రగుప్తుడు యుద్ధభూమినుండి వెన్నిచ్చి పోవుట జూచి మనసైన్యమెల్ల చెల్లాచెదరై చీలి పంచబంగాళమాయెను.

చాణ—చంద్రగుప్తుడు పారిపోయెనా ?... ఎక్కడ ?

యునిసింహాసనమునుండి తొలంగించి, దాసీపుత్రు నందాసీను నిగ జేసితిరి! ఒకశూద్రుడను, కులాంగారపుత్రుడను, నేను మగధసింహాసనము నధిష్ఠించెదా! ఏమి విధివిలసితము! ఇదేనా మీ ఖ్యాతి?...ఏమి? తలవంచెదవేల? కృతఘ్నుడా?

కాత్యా—నందా! నేనెన్నటికినీ కృతఘ్నుడగాను. నీవే నన్ను విశ్వాసఘాతకునిగ జేసితివి. అమాయికులగు నాసుతుల నేడ్గుర చెరందోసి చంపితివి. నాకన్నులతో నేను— వారు— ఈగదిలో— ఈయంధకారమున— ఆకలిచే శుష్కించి చచ్చుచుండగా, ససహాయుడనై చూడ వలసివచ్చెను! నాసుతు లల్లుమరణించునపుడు నీవొసగిన పిడికెడాహారము నాకిచ్చి దేహములు చాలించిరి. చచ్చుటకుముందు వారు నిన్నుశపించుచూ నాతో "తండ్రీ! యీయత్యాచారమునకు ప్రతీకారము నీవు తప్పక యొనర్పవలయు" ననిరి. అట్టి సుతులగూర్చి జనకున కెట్టివ్యథయుండునో నీకేమి తెలియును? గాఢాంధకారమున నీసంసారము లుప్తమగునప్పుడు కొడుకులే కదా తండ్రికి పట్టుగొమ్మలు. మానవునికీర్తి, యపకీర్తి, సంపద దారిద్ర్యము, పుణ్యము, పాపము మొదలగువానికి హేతువులు కుమారులే. తండ్రికి సర్వస్వమూ పుత్రులే. అట్టి నా పుత్రుల నేడ్గుర నీకడుపున బెట్టుకొంటివి. నాభవిష్యత్తును శూన్యమైరాజ్యముగ జేసి నాహృదయమున నాధిపుట్టించి నా జీవితమును హాహాకారపరిణతమగునట్లు చేసితివి. వారందరు నీతో నాకుకొనువారు కదా, నీకేమి యపకార మొనర్చిరి?

చున్నది? పరిచిత స్వరమువలె దోచుచున్నది. ఎవరిది?

(రక్తసిక్తాంగులై ఛాయాచంద్రకేతులు చాణక్యుడు వత్తురు.)

ఏమి? స్వప్నమా? లేక సత్యమా? నాకన్నులయెదుట నమృతవర్షి! నాప్రాణదాత. ఆహా! నేధన్యుడను. గురూ త్తమా! అభివాదనము. సోదరా! నాతప్పుసైరింపుము. నన్ను గాన వచ్చిన మహానుభావులారా! మిమ్మెటుల బ్రస్తుతింతును!

చ॥ కే—సోదరా! గురుదేవుని చరణములపై బడికొని వచ్చితి. ఇక భయము వలదు.

చ॥ గు } గురుదేవా! రక్షింపుము.
మురా }

చాణ—మురా చంద్రగుప్తులారా! లెండు. చాణక్యుడు వచ్చినవారిని బ్రదికింపజాలడు గాని తదితరము నిర్వ హింపగలడు. చంద్రగుప్తా! యుద్ధమునకు సిద్ధుడవు కమ్ము. యవనులన నీకెంత? చాణక్యసృష్టిని ధ్వంసము సేయగాలు సామర్థ్య మెవరికి గలదు?

చ॥ కే—సోదరా! ఇట్టి యాపత్కాలమున వక్షము లొండొంటి నొరయునట్లు గాఢాలింగన మిమ్ము. మనపై పర్వ తము పడినను తుత్తునియలు గాదా?

చ॥ గు—చంద్రకేతూ! ఆపద్బాంధవా! సోదరా! (కౌగిలించుకొనును)

---

